క్లుప్తంగా

రైతు బజార్లలో కూరగాయల ధరలు

వనస్థలిపురం: సరూర్‌నగర్/ వనస్థలిపురం రైతుబజార్లలో కూరగాయల ధరలు... (కిలో... రూపాయల్లో) టమాటా 17, వంకాయ 23, బెండ 28, పచ్చిమిర్చి 40, కాకర 23, బీర 28, క్యాబేజీ 16, ఫ్రెంచిబీన్స్ 75, క్యారెట్ 37, దొండ 13-15, చిక్కుడు 40-55, గోకర 28, బీట్‌రూట్ 23, క్యాప్సికం 45, ఆలు 21, దోస 13, సొర 9, పొట్ల 13, ఉల్లిగడ్డ 50, చామగడ్డ 37. ఈ ధరలు ఆదివారం ఉదయం 9 గంటల వరకు మాత్రమే అమలులో ఉంటాయి.

నేడు ఆర్‌కేపురంలో కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం

దిల్‌సుఖ్‌నగర్: మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశం ఆదివారం ఆర్‌కే పురం డివిజన్‌లోని వాసవి కాలనీలోని స్వాగత్ గ్రాండ్‌లో ఉదయం 10.30 గంటలకు నిర్వహిస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గ సీనియర్ నాయకుడు దేప భాస్కర్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరవుతారన్నారు. కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేసే నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు.

నేడు హస్తినాపురానికి మంత్రి కేటీఆర్ రాక

హస్తినాపురం: హస్తినాపురంలోని జీఎస్‌ఆర్ కన్వెన్షన్‌లో ఆదివారం బీఆర్‌ఎస్ పార్టీ బూత్ వారియర్స్, కోఆర్డినేటర్స్ సమావేశం జరగనుందని ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి తెలిపారు. ఉదయం 9 గంటలకు నిర్వహించే ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా పురపాలక శాఖమంత్రి కేటీఆర్ హాజరవుతారని ఆయన చెప్పారు. ఈ సమావేశానికి పార్టీ నాయకులు, కార్యకర్తలందరూ హాజరుకావాలని ఎమ్మెల్యే కోరారు.

మహిళలకు టైలరింగ్, కరాటేలో ఉచిత శిక్షణ

చైతన్యపురి: చైతన్యపురి డివిజన్‌లోని భవానినగర్ కాలనీలోని భవాని మహిళా మండలిలో మహిళలకు ఉచితంగా బేసిక్ టైలరింగ్‌లో శిక్షణ, కరాటే తరగతులు నిర్వహిస్తున్నట్లు మండలి అధ్యక్షురాలు శేషుకుమారి తెలిపారు. ఆసక్తి గల మహిళలు తమ పేర్లను వచ్చే నెల 1వ తారీఖులోగా నమోదు చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు 9391318407 సెల్ నంబర్‌లో సంప్రదించాలన్నారు.

30,31 తేదీల్లో 108లో ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు

వనస్థలిపురం: ఈఎంఆర్ఐ- హెచ్ఈఆర్ఎస్ఏలో పైలట్లు, ఈఎంటీలుగా రంగారెడ్డి జిల్లాలో పని చేయడానికి అర్హుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఉమ్మడి జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ వసంత్, జిల్లా కోఆర్డినేటర్ రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు ఈ నెల 30, 31 తేదీల్లో హయత్‌నగర్ ఎంపీడీఓ ఆఫీసులోని 108 కార్యాలయంలో నేరుగా ఇంటర్వ్యూకు హాజరు కావాలని వారు సూచించారు. ఈఎంటీ పోస్టులకు జీఎన్ఎం, ఏఎన్ఎం, ఎంఎల్‌టీ అండ్ డీఎంఎల్‌టీ ఉత్తీర్ణత గలవారు అర్హులని, పైలట్ కోసం ఎస్ఎస్‌సీ ఉత్తీర్ణతతో పాటు బ్యాడ్జ్ లైసెన్సు ఉండాలన్నారు. అభ్యర్థులు తమ సర్టిఫికెట్ల జిరాక్స్ సెట్‌ను వెంట తీసుకుని రావాలని, ఇతర వివరాలకు ఫోన్: 9154248992 సంప్రదించాలన్నారు.

నేడు ఎల్‌సీహెచ్ కాలనీలో ఉచిత కంటి వైద్య శిబిరం

సైదాబాద్: డివిజన్‌లోని ఎల్‌సీహెచ్ కాలనీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కాలనీలోని కమ్యూనిటీ హాల్‌లో ఆదివారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించనున్నట్టు కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎంవీ బ్రహ్మం, ప్రధాన కార్యదర్శి సూర్యం తెలిపారు. శ్రీనేత్రాలయ ఐ హాస్పిటల్ సౌజన్యంతో ఏర్పాటు చేస్తున్న ఈ వైద్య శిబిరం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు కొనసాగుతుందన్నారు. ప్రముఖ కంటి వైద్య నిపుణులు పాల్గొని వైద్య సేవలందిస్తారని వారు తెలిపారు.

ఉద్యోగుల సంక్షేమానికి టీఎన్జీవోస్ కృషి

అబిడ్స్: ఉద్యోగుల సంక్షేమానికి హైదరాబాద్ జిల్లా టీఎన్జీవోస్ యూనియన్ నిరంతరం కృషి చేస్తుందని జిల్లా టీఎన్జీవోస్ అధ్యక్షుడు డాక్టర్ ఎస్ఎం.ముజీబ్‌హుస్సేని పేర్కొన్నారు. టీఎన్జీవోస్ యూనియన్ గవర్నమెంట్ గార్డెన్స్ అగ్రికల్చర్ యూనిట్‌కు జరిగిన ఎన్నికల్లో గెలుపొందిన నూతన కమిటీ డాక్టర్ ఎస్ఎం.ముజీబ్ హుస్సేనిని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ముజీబ్ హుస్సేని మాట్లాడుతూ.. రేయింబవళ్లు ఉద్యోగులకు అండగా ఉండి వారి సమస్యలను పరిష్కరించడంతో పాటు వారి కష్టసుఖాల్లో పాలుపంచుకుంటానన్నారు. గవర్నమెంట్ గార్డెన్స్ అగ్రికల్చర్ యూనిట్ అధ్యక్షుడిగా మహ్మద్ మొయినుద్దీన్, ఉపాధ్యక్షులు అహ్మద్ ఖాన్, డి.అనురాధ, కార్యదర్శిగా ఇ.జ్యోతి, జాయింట్ కార్యదర్శులుగా జి.సందీప్, మహ్మద్ సాదత్ విక్టర్, కోశాధికారిగా పర్శురాములును, ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా సయ్యద్ అబ్దుల్ ఖాదర్ ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారులుగా కేఆర్.రాజ్ కుమార్ వ్యవహరించారు.

బీజేపీ కేడర్‌లో అయోమయం!

- ఇంకా అభ్యర్థిని ప్రకటించని కమలం పార్టీ
- ఇప్పటికే ప్రకటించిన బీఆర్‌ఎస్, కాంగ్రెస్
- ప్రచారం మరూ చేసిన ఇరు పార్టీల అభ్యర్థులు


బీఆర్‌ఎస్ అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి


కాంగ్రెస్ అభ్యర్థి మధుయాష్కీ గౌడ్

ఎల్‌బీనగర్: కాంగ్రెస్ పార్టీ శుక్రవారం రాత్రి విడుదల చేసిన రెండో జాబితాలో ఎల్‌బీనగర్ నియోజకవర్గానికి మధుయాష్కీ గౌడ్ పేరును ప్రకటించగా, నెల రోజుల క్రితమే బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థిని ప్రకటించింది. బీజేపీ ఇంకా తమ అభ్యర్థిని ప్రకటించకపోవడంతో ఆ పార్టీ నాయకులు అయోమయం చెందుతున్నారు. కాంగ్రెస్‌పార్టీలో ఇప్పటి వరకు తనకే టికెట్ వస్తుందని ఆశపడి భంగపడిన వారు మధుయాష్కీకి సహకరిస్తారో లేదో అనేది ప్రశ్నార్థకంగా మారింది. ఎల్‌బీనగర్‌లో కాంగ్రెస్‌కు బలం ఉన్నప్పటికీ కార్యకర్తల్లో జోష్ నింపే నాయకులు లేకపోవడంతో కేడర్ అంతా స్తబ్దతగా ఉంది. ఇప్పటి వరకు నియోజకవర్గంలో బీఆర్‌ఎస్, బీజేపీ నాయకులు ఆయా డివిజన్లలోని కాలనీలో సమావేశాలు, కార్యకర్తలతో బూత్ కమిటీసభ్యులతో పలు దఫాలు కలిసి వారితో ఎన్నికల్లో తీసుకోవాల్సిన, అనుసరించాల్సిన వ్యూహాలను రచించారు. ఇక కాంగ్రెస్ నుంచి నాయకులు పాదయాత్రలు, అడపా దడపా ర్యాలీలు, రాస్తారోకోలు, పాదయాత్రలు చేసి కార్యకర్తలను పార్టీ వీడకుండా కొన్ని జాగ్రత్తలు మాత్రం తీసుకున్నారు. అంతే కానీ పార్టీని పూర్వ వైభవంలోకి తీసుకెళ్లలేకపోయారనేది సత్యం.

కాంగ్రెస్ ఆశావహుల దారెటు...

కాంగ్రెస్ నుంచి టికెట్ల కోసం పోటీ పడ్డ నాయకులు ఇప్పుడు మధుయాష్కీ గౌడ్‌కు టికెట్ దక్కడంతో ఏం చేస్తారనే ఉత్కంఠ పార్టీ వర్గాల్లో నెలకొంది. ఇప్పటి వరకు ఎల్బీ నగర్ టికెట్ తమదే అన్న జక్కిడి ప్రభాకర్‌రెడ్డి, మల్‌రెడ్డి రాంరెడ్డి, దర్పల్లి రాజశేఖర్‌రెడ్డితోపాటు ఇటీవలే బీఆర్‌ఎస్‌కు రాజీనామా చేసి కాంగ్రెస్‌లో చేరిన ముద్దగౌని రాంమోహన్‌గౌడ్ దంపతులు ఏం చేస్తారనేది చర్చనీయాంశంగా మారింది. టికెట్ కోసం మరీ పార్టీ మారిన రాంమోహన్‌గౌడ్ కాంగ్రెస్‌లో కొనసాగుతారా? లేదా? అని అందరూ చర్చించుకుంటున్నారు. ఇక మల్‌రెడ్డి రాంరెడ్డి కూడా ఇక్కడ టికెట్ దక్కకపోవడంతో ఇబ్రహీంపట్నం నుంచి టికెట్ దక్కించుకున్న మాజీ ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి తరఫున ప్రచారం చేసేందుకు ఇబ్రహీంపట్నానికి వెళ్తారా అనేది కూడా చర్చనీయాంశంగానే ఉంది. పార్టీ ప్రకటించిన అభ్యర్థికి ప్రచారం చేస్తారో లేదో అనేది కాంగ్రెస్ లో ప్రశ్నార్థంగానే మారింది.

జంగ్ తెలంగాణ 2023

బీజేపీని మరింత పటిష్టం చేయాలి


మాట్లాడుతున్న మునిరత్న నాయుడు, వేదికపై సామ రంగారెడ్డి, పవన్‌కుమార్

నాగోలు: ఎల్‌బీనగర్ నియోజకవర్గంలో బీజేపీ అభ్యర్థిని గెలిపించాలని బీజేపీ ఎల్‌బీనగర్ నియోజకవర్గ ఎన్నికల ఇంచార్జి, కర్టాటక ఎమ్మెల్యే మునిరత్న నాయుడు పిలుపునిచ్చారు. శనివారం కొత్తపేట డివిజన్ మోహన్‌నగర్‌లో బీజేపీ బూత్ స్థాయి కార్యకర్తల సమావేశం నిర్వహించారు. సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే మునిరత్న నాయుడు మాట్లాడుతూ, బూత్ స్థాయి నుంచి పార్టీని మరింత పటష్టం చేయాలని కోరారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేయాలని సూచించారు. కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షుడు సామ రంగారెడ్డి, కొత్తపేట కార్పొరేటర్ నాయికోటి పవన్ కుమార్ మాట్లాడుతూ, ఎల్‌బీనగర్ నియోజకవర్గంలో భారతీయ జనతాపార్టీ గెలుపు కోసం ప్రతి ఒక్కరూ తమవంతు శ్రమించాలని కోరారు. కొత్తపేట డివిజన్ భారతీయ జనతా పార్టీకి అత్యంత మెజారిటీ అందించాలని పిలుపునిచ్చారు. అందరూ కలిసి కట్టుగా పనిచేసి ఎల్‌బీనగర్‌లో బీజేపీ అభ్యర్థిని గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో శక్తి కేంద్ర ఇంచార్జిలు, బూత్ అధ్యక్షులు, నాయకులు, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గద్దర్ ప్రపంచస్థాయి ఉద్యమకారుడు

సుల్తాన్‌బజార్: ప్రజా గాయకుడు గద్దర్ ప్రపంచ స్థాయి ఉద్యమ కళాకారుడని ఆయన ఆప్తమిత్రుడు సియాసత్ పూర్వ సంపాదకులు జహీరుద్దీన్ ఖాన్ అంతే దాతృత్వం గల గొప్ప వ్యక్తి అని వక్తలు పేర్కొన్నారు. శనివారం సాయంత్రం హనుమాన్ టేక్డీలోని వీసీ సాధికారత భవన్‌లో వారిద్దరి సంస్మరణ సభ జరిగింది. ఈ సభలో వక్తలు వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సభకు సంస్థ చైర్మన్, మాజీ ఎంపీ టి.దేవేందర్‌గౌడ్ అధ్యక్షత వహించగా కవి, సీనియర్ జర్నలిస్టు ఇంద్రవెల్లి రమేష్ సమన్వయ కర్తగా వ్యవహరించారు. అనంతరం దేవేందర్ గౌడ్ మాట్లాడుతూ..తెలంగాణ ఉద్యమంలో ప్రజలు ఎంత గొప్పగా పోరాడారో, గద్దర్ కూడా తన పాటతో ఉద్యమాన్ని రగిలించారన్నారు. జహీరుద్దీన్ సైతం తనవంతు ఉద్యమానికి సహకరించారని తెలిపారు.

ఉద్యమకారులకు ప్రభుత్వం పెద్దపీట

ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి


తెలంగాణ ఉద్యమకారుల ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

మన్సూరాబాద్: తెలంగాణ మలిదశ ఉద్యమకారులను అన్ని విధాల బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఆదుకుంటుందని ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. తెలంగాణ ఉద్యమకారుల ఆత్మీయ సమ్మేళనం మన్సూరాబాద్‌లోని ఎస్కె గార్డెన్స్‌లో శనివారం నిర్వహించారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ప్రభుత్వం ఉద్యమకారులను గుర్తించి పెద్దపీట వేసిందన్నారు. ప్రతి ఉద్యమకారునికి బీఆర్‌ఎస్ పార్టీలో ప్రత్యేక స్థానం ఉంటుందని, ఉద్యమకారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు.

తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సమితి రాష్ట్ర అధ్యక్షుడు రూబీ స్టీవెన్, ప్రధాన కార్యదర్శి తెలంగాణ వెంకన్న, ఉద్యమ నేతలు కాచం సత్యానారాయణ గుప్తా, కుంట్లూర్ వెంకటేష్‌గౌడ్, తెలంగాణ వికాస సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎర్రోజు శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు విజయానంద్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమకారులను రాజకీయ నేతలకు తాకట్టు పెడితే ఖబడ్దార్

తెలంగాణ మలిదశ ఉద్యమకారులు

మన్సూరాబాద్: కొందరు ఉద్యమకారులు ఉద్యమకారులందరినీ రాజకీయ పార్టీల నేతలకు తాకట్టు పెట్టే విధంగా వ్యవహరిస్తున్నారని, అలాంటి వారు ఖబడ్దార్ అంటూ తెలంగాణ మలిదశ ఉద్యమకారులు హెచ్చరించారు. తెలంగాణ మలిదశ ఉద్యకారుల ఆత్మీయ సమ్మేళనం మన్సూరాబాద్ ఎస్కె గార్డెన్స్‌లో శనివారం నిర్వహించారు. రాజకీయ పార్టీలకు అతీతంగా సమ్మేళనం జరుగుతుందని చెప్పి పిలిచారని, తీరా సమావేశం ఒక రాజకీయ పార్టీకి ఎజెండాలా మారిందనిద తెలంగాణ మలిదశ ఉద్యమకారులు నిరసన వ్యక్తం చేస్తూ సమావేశం నుంచి బయటకు వెళ్లిపోయారు. అనంతరం ఎల్‌బీనగర్‌లోని శ్రీకాంతా చారి విగ్రహం వద్ద నిరసన తెలిపారు. రాజకీయ పార్టీలకు అతీతమైన సమావేశం అని పిలిచి బీఆర్‌ఎస్ అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్‌రెడ్డిని ఆహ్వానించడం లోని మతలబు ఏంటని ప్రశ్నించారు. తెలంగాణ మలిదశ ఉద్యమంలో ఉద్యమకారులపై పోలీసులతో లాఠీలు ఝళిపింపజేసిన ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి నేడు ఉద్యమకారులపై ప్రేమ ఒలకపోస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎల్‌బీనగర్ జేఏసీ మాజీ కన్వీనర్ ఎలే పురేందర్, ఉద్యమకారులు జెనిగే విష్ణువర్ధన్, గోరే శ్యాంసుందర్‌గౌడ్, జిట్టాయిల్‌రెడ్డి, కృపాచారి, సుబ్బారావు, నరేందర్‌గౌడ్, మోహన్, రామ్‌సాగర్, లక్ష్మణ్, కేవీ గౌడ్ పాల్గొన్నారు.

వాహన తనిఖీల్లో రూ.2.49 లక్షలు స్వాధీనం

నాగోలు: ఎలాంటి పత్రాలు లేకుండా తీసుకెళ్తున్న రూ.2,49,500 లక్షల నగదును పోలీసులు స్వాధీనం చేసుకున్న ఘటన ఎల్‌బీనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం జరిగింది. పోలీసుల కథనం ప్రకారం. శనివారం సాయంత్రం చింతలకుంట చౌరస్తాలో ఎల్‌బీనగర్ పోలీసులు వాహన తనిఖీలు చేస్తుండగా డీవీఎల్ఎస్ నారాయణ అనే వ్యక్తి ద్విచక్ర వాహనంపై రూ. 2,49, 500 లక్షల నగదు తీసుకెళ్తున్నాడు. డబ్బుకు సంబంధించి అతడి వద్ద ఎలాంటి పత్రాలు లేకపోవడంతో నగదును స్వాధీనం చేసుకుని ఎల్‌బీనగర్ అసెంబ్లీ ఎన్నికల అధికారి ముందు హాజరుపరిచారు.

వర్కర్స్ పార్టీ ఆఫ్ ఇండియా అభ్యర్థిని గెలిపించండి


కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న సూర్యప్రకాష్, పాండురంగా చారి

నాగోలు: అంబేడ్కర్ సిద్ధాంతాల ద్వారానే భారత దేశంలో విప్లవం వస్తుందని, కులం, వర్గం నిర్మూలించి బహుజనులకు రాజ్యాధికారం అందించడానికి ఏర్పడిన ఏకైక ఫ్రంట్ బహుజన ఫ్రంట్ అని బీఎల్ఎఫ్ రాష్ట్ర చైర్మన్ నల్లా సూర్య ప్రకాష్ అన్నారు. శనివారం కొత్తపేటలో వర్కర్స్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షుడు, ఎల్‌బీనగర్ నియోజకవర్గం అభ్యర్థి రాయబండి పాండురంగా చారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పార్టీ కార్యాలయాన్ని సూర్యప్రకాష్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో ఉన్న బీఆర్‌ఎస్, బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు అగ్రకుల పార్టీలని అన్నారు. పేద బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి పనిచేసే వ్యక్తి పాంగురంగా చారిని ఎల్బీనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు మారోజు సునీల్ కుమార్, కొప్పు యాదయ్య, బాణాల ద్రోణాచారి, అబ్బయ్య గౌడ్, మొత్కూర్ మల్లాచారి, మల్లోజుల శేఖర్, అన్నదానం భాస్కర్, శ్రీనివాస్, మురళి, ఆర్ శోభారాణి, జ్యోతి, భవాని పాల్గొన్నారు.

అభివృద్ధికి ఆకర్షితులై చేరికలు


మంత్రి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరుతున్న నాయకులు

మహేశ్వరం: అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులపై కాంగ్రెస్, బీజేపీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు బీఆర్‌ఎస్‌లో స్వచ్ఛందంగా చేరుతున్నారని మంత్రి సబితారెడ్డి పేర్కొన్నారు. శనివారం మండలంలోని నాగుల్‌దోని తండా మహేశ్వరం, గంగారం, రామచంద్రగూడ గ్రామాల కాంగ్రెస్, బీజేపీలకు చెందిన పలువురు నాయకులు మంత్రి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పేదల సంక్షేమం కోసం బీఆర్‌ఎస్ నిరంతరం కృషి చేస్తుందన్నారు. తాను నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలే తనను మళ్లీ భారీ మెజార్టీతో గెలిపిస్తాయన్నారు. సీఎం కేసీఆర్ నాయకత్వమే రాష్ట్రానికి శ్రీరామ రక్ష అన్నారు. కాంగ్రెస్, బీజేపీలకు ఓటు వేస్తే అభివృద్ధి వెనక్కి పోతుందని, మళ్లీ చీకటి రోజులు వస్తాయన్నారు. కార్యక్రమంలో జెడ్పీ చైర్‌పర్సన్ తీగల అనితారెడ్డి, జిల్లా రైతు కమిటీ సభ్యులు యాదయ్య, ఇన్‌చార్జి ఎంపీపీ సునీతానాయక్, బీఆర్‌ఎస్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

వాల్మీకి జీవితం ఆదర్శం

మహేదీపట్నం: వాల్మీకి మహర్షి జీవితం మానవాళికి ఆదర్శమని మామిడిపల్లి 11వ డివిజన్ కార్పొరేటర్ సుక్క శివకుమార్ అన్నారు. వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా గ్రామ వాల్మీకి సంఘం ఆధ్వర్యంలో శనివారం ఆయన చిత్ర పటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ వేటగాడిగా జీవితాన్ని కొనసాగిస్తూ.. మహర్షిగా మారి రామాయణాన్ని రచించారని గుర్తు చేశారు. మనిషిలో మార్పు వస్తే మహర్షి కాగలరని నిరూపించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి సంఘం నాయకులు చంద్రశేఖర్, వెంకటేశ్, యాదగిరి, బాబు, శివ శంకర్, రంగనాథ్, సాయి తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తి ఆత్మహత్య

జియాగూడ: మద్యానికి బానిసైన భర్తను పనికి వెళ్లమని చెప్పడంతో ఇంట్లోనే ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న ఘటన కుల్సుంపురా పోలీస్‌స్టేషన్ పరిధిలో శుక్రవారం రాత్రి జరిగింది. ఇన్‌స్పెక్టర్ అశోక్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. సబ్జిమండి ప్రాంతంలో ఉంటున్న బి.లక్ష్మణ్(38) ఇతనికి భార్య శశిరేఖ, 10 ఏళ్ల బాబు ఉన్నాడు. లక్ష్మణ్ మద్యానికి బానిస అవ్వడంతో శశిరేఖ ఓ స్కూల్‌లో ఆయాగా పనిచేస్తుంది. శుక్రవారం స్కూల్‌కు వెళ్తూ పనికి వెళ్లాల్సిందిగా లక్ష్మణ్‌కు చెప్పి వెళ్లింది. లక్ష్మణ్ ఇంట్లో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు.

బీఆర్‌ఎస్ పాలన అంతమయ్యే సమయం వచ్చింది

- కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మధుయాష్కీ గౌడ్
- సాయి ఆలయంలో పూజలు చేసి ప్రచారానికి శ్రీకారం


ఎల్‌బీనగర్‌లో శ్రీకాంత్‌చారి విగ్రహానికి నివాళులర్పిస్తున్న మధుయాష్కీ

చైతన్యపురి: రాష్ట్రంలో తొమ్మిదేళ్ల బీఆర్‌ఎస్ దుర్మార్గ పాలన అంతమయ్యే సమయం వచ్చిందని మాజీ ఎంపీ, ఎల్‌బీనగర్ నియోజవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి మధుయాష్కీ గౌడ్ అన్నారు. దిల్‌సుఖ్‌నగర్‌లోని సాయిబాబా ఆలయం, కనకదుర్గ ఆలయంలో ఆయన శనివారం ప్రత్యేక పూజలు చేసి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రతీ నియోజకవర్గంలో క్షుణ్ణంగా పరిశీలించి గెలుపోటములు, కుల సమీకరణలను దృష్టిలో పెట్టుకుని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఎంపిక చేసిందన్నారు. తనకు ఎల్‌బీనగర్ నుంచి పోటీ చేసే అవకాశం ఇచ్చిన పార్టీ అధిష్టానికి కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. నియోజకవర్గంలో ప్రతీ కార్యకర్తను కాపాడుకునే బాధ్యత తనపై ఉందన్నారు. ఎల్‌బీనగర్‌లోని నాయకులు, కార్యకర్తలు ఎంతో కష్టపడి ఎమ్మెల్యేగా గెలిపిస్తే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి పార్టీకి వెన్నుపోటు పొడిచి ఎనలేని ద్రోహం చేశారని మధుయాష్కీ విమర్శించారు. తెలంగాణ ఉద్యమంలో ఎల్‌బీనగర్ సువర్ణాక్షరాలతో లిఖించే చారిత్రాత్మక ప్రాంత అని, ప్రత్యేక కాష్టం కోసం శ్రీకాంతాచారి ఆత్మాహుతితో తెలంగాణ ఉద్యమం ఎగిసిపడి దావానంలా ఇంటింటా వ్యాపించి తెలంగాణ ఏర్పాటుకు నాంది పలికిందన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కోసమంటూ పార్టీ మారిన ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి భూ ఆక్రమణలు, చెరువుల కబ్జాలు, దౌర్జన్యాలకు తెరలేపారని విమర్శించారు. పార్టీ మారి వెళ్లిపోయిన సుధీర్‌రెడ్డికి వచ్చే ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలన్నారు. రేపు జరగబోయే ధర్మయుద్ధానికి అందరూ ఏకం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో లింగోజిగూడ కార్పొరేటర్ దర్పల్లి రాజశేఖర్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ వజీర్‌ప్రకాష్‌గౌడ్, నాయకులు ముద్దగౌని రామ్మోహన్‌గౌడ్, శశిధర్‌రెడ్డి, బద్దుల వెంకటేష్‌యాదవ్, ఆయా డివిజన్ల పార్టీ అధ్యక్షుడు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మహనీయుల విగ్రహాలకు నివాళి

మన్సూరాబాద్: కాంగ్రెస్ పార్టీ ఎల్‌బీనగర్ అభ్యర్థి మధుయాష్కీగౌడ్ శనివారం ఎల్‌బీనగర్‌లోని రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్.అంబేద్కర్, బాబూ జగ్జీవన్‌రామ్, మహాత్మా జ్యోతి రావు పూలే, తెలంగాణ మలిదశ తొలి అమరుడు కాసోజు శ్రీకాంత్‌చారి, తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహాలకు నివాళులర్పించి ప్రచారం ప్రారంభించారు.

వనస్థలిపురంలో..

వనస్థలిపురం: ఎల్‌బీనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మధుయాష్కీ గౌడ్ శనివారం వనస్థలిపురంలో పర్యటించారు. పనామా చౌరస్తాలో ఎన్టీఆర్ విగ్రహానికి, రెడ్ వాటర్ ట్యాంక్ వద్ద రాజీవ్‌గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ప్రొసీడింగ్ ఆఫీసర్స్‌కు ముగిసిన శిక్షణ


ఈవీఎంలపై అవగాహన కల్పిస్తున్న ట్రైనర్

మలక్‌పేట: త్వరలో జరుగబోయే ఎన్నికల నిర్వాహణ కోసం మలక్‌పేట నియోజకవర్గం ముంతాజ్ కాలేజీలో చేపట్టిన ఎన్నికల ప్రొసీడింగ్ ఆఫీసర్స్, అసిస్టెంట్ ప్రొసీడింగ్ అధికారులకు రెండు రోజుల పాటు జరిగిన శిక్షణ తరగతులు శనివారం ముగిశాయి. ఈ సందర్భంగా ఈవీఎంల పనితీరు, సాంకేతిక సమస్యలు తలెత్తినప్పుడు తీసుకోవాల్సిన చర్యలపై వారికి అవగాహన కల్పించారు. ఆర్ఓ ఉపేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. ఓటరు కార్డు లేని పక్షంలో ఎన్నికల సంఘం ఆమోదించిన 12 గుర్తింపు కార్డులలో ఏదో ఒకటి ఉంటే ఓటింగ్‌కు అనుమతించాలన్నారు. శిక్షణకు మొదటి విడత 200 మందికి, మధ్యాహ్నం రెండో విడత 200 మంది అధికారులు హాజరయ్యారు. కార్యక్రమంలో ఏఆర్‌ఓలు జయంత్, యుగేందర్‌రెడ్డి, హర్షద్ తదితరులు పాల్గొన్నారు.

1న శ్రీపురం కమ్యూనిటీహాల్లో..

మూసారంబాగ్ డివిజన్ పరిధిలోని శ్రీపురం కాలనీ కమ్యూనిటీహాల్లో నవంబర్ 1వ తేదీన ఓపీఓ (అదర్ పోలింగ్ ఆఫీసర్స్) లకు శిక్షణ ఉంటుందని మలక్‌పేట ఆర్ఓ ఉపేందర్‌రెడ్డి తెలిపారు. ఉదయం 10 నుంచి సాయంత్రం గంటలకు వరకు కొనసాగుతుందన్నారు.

ఆరు గ్యారంటీలకు ఆకర్షితులై కాంగ్రెస్‌లో చేరికలు

మలక్‌పేట: కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలకు, విధానాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారని మలక్‌పేట కాంగ్రెస్ అభ్యర్థి షేక్ అక్బర్ అన్నారు. పలువురు నాయకులు మలక్‌పేటలో శనివారం అక్బర్ సమక్షంలో పార్టీలో చేరగా.. వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అన్ని వర్గాల ప్రజలు స్వచ్ఛందంగా ముందుకొచ్చి కాంగ్రెస్‌కు మద్దతు పలుకుతున్నారన్నారు. ప్రజలందరూ ప్రత్యామ్నాయాన్ని కోరుకుంటున్నారని, ప్రజలు కాంగ్రెస్ పార్టీని గెలిపించడానికి సిద్ధంగా ఉన్నారన్నారు.


పార్టీలో చేరిన నాయకులతో కాంగ్రెస్ అభ్యర్థి షేక్ అక్బర్

బీజేపీతోనే అన్ని వర్గాలకు సమన్యాయం


కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్లు భాగ్యలక్ష్మి, అరుణ తదితరులు

మలక్‌పేట: తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వస్తే బీసీని ముఖ్యమంత్రిని చేస్తామని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా ప్రకటించడంపై ఆ పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేశాయి. ఈ సందర్భంగా భాగ్యనగర్ జిల్లా అధ్యక్షుడు సంరెడ్డి సురేందర్‌రెడ్డి, కార్పొరేటర్లు బొక్క భాగ్యలక్ష్మీ మధుసూదన్‌రెడ్డి, కొత్తకాపు అరుణారవీందర్‌రెడ్డి శనివారం మూసారంబాగ్ చౌరస్తాలో అంబేడ్కర్ విగ్రహం వద్ద ప్రధాన మంత్రి నరేంద్రమోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ, సీట్ల కేటాయింపులో బీజేపీ బీసీలకు తగిన ప్రాధాన్యం ఇస్తోందన్నారు. బీజేపీతోనే అన్ని వర్గాలకు సమన్యాయం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో నాయకులు లింగాల హరిగౌడ్, శ్రీకాంత్‌రెడ్డి, సురేందర్, కొప్పుల దినేష్, వినోద్, గణేష్, చందు, రాజు ముదిరాజ్, సందీప్, తదితరులు ఉన్నారు.

30న అక్కినేని ఎక్సలెన్సీ అవార్డుల ప్రదానం

గన్‌ఫౌండ్రీ: తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో శృతిలయ ఆర్ట్స్ అకాడమీ, సీల్‌వెల్ కార్పొరేషన్ల ఆధ్వర్యంలో ఈనెల 30న రవీంద్రభారతిలో పలువురు టీవీ నటీనటులకు అక్కినేని ఎక్సలెన్సీ అవార్డులను ప్రదానం చేయనున్నట్లు ప్రముఖ గాయని ఆమని శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ ఎస్.మధుసుదనచారి, పోలీస్‌హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ దామోదర్‌గుప్తా, సీల్‌వెల్ కార్పొరేషన్ సీఎండీ బండారు సుబ్బారావుతో పాటు పలువురు ప్రముఖులు హాజరుకానున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా అక్కినేని సంగీత విభావరి నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

క్లుప్తంగా

రైతు బజార్లలో కూరగాయల ధరలు

వనస్థలిపురం: సరూర్‌నగర్/ వనస్థలిపురం రైతుబజార్లలో కూరగాయల ధరలు... (కిలో... రూపాయల్లో) టమాటా 17, వంకాయ 23, బెండ 28, పచ్చిమిర్చి 40, కాకర 23, బీర 28, క్యాబేజీ 16, ఫ్రెంచిబీన్స్ 75, క్యారెట్ 37, దొండ 13–15, చిక్కుడు 40–55, గోకర 28, బీట్‌రూట్ 23, క్యాప్సికం 45, ఆలు 21, దోస 13, సొర 9, పొట్ల 13, ఉల్లిగడ్డ 50, చామగడ్డ 37. ఈ ధరలు ఆదివారం ఉదయం 9 గంటల వరకు మాత్రమే అమలులో ఉంటాయి.

నేడు ఆర్‌కేపురంలో కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం

దిల్‌సుఖ్‌నగర్: మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశం ఆదివారం ఆర్‌కే పురం డివిజన్‌లోని వాసవి కాలనీలోని స్వాగత్ గ్రాండ్‌లో ఉదయం 10.30 గంటలకు నిర్వహిస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గ సీనియర్ నాయకుడు దేప భాస్కర్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరవుతారన్నారు. కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేసే నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు.

నేడు హస్తినాపురానికి మంత్రి కేటీఆర్ రాక

హస్తినాపురం: హస్తినాపురంలోని జీఎస్‌ఆర్ కన్వెన్షన్‌లో ఆదివారం బీఆర్‌ఎస్ పార్టీ బూత్ వారియర్స్, కోఆర్డినేటర్స్ సమావేశం జరగనుందని ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి తెలిపారు. ఉదయం 9 గంటలకు నిర్వహించే ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా పురపాలక శాఖమంత్రి కేటీఆర్ హాజరవుతారని ఆయన చెప్పారు. ఈ సమావేశానికి పార్టీ నాయకులు, కార్యకర్తలందరూ హాజరుకావాలని ఎమ్మెల్యే కోరారు.

మహిళలకు టైలరింగ్, కరాటేలో ఉచిత శిక్షణ

చైతన్యపురి: చైతన్యపురి డివిజన్‌లోని భవానినగర్ కాలనీలోని భవాని మహిళా మండలిలో మహిళలకు ఉచితంగా బేసిక్ టైలరింగ్‌లో శిక్షణ, కరాటే తరగతులు నిర్వహిస్తున్నట్లు మండలి అధ్యక్షురాలు శేషుకుమారి తెలిపారు. ఆసక్తి గల మహిళలు తమ పేర్లను వచ్చే నెల 1వ తారీఖులోగా నమోదు చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు 9391318407 సెల్ నంబర్‌లో సంప్రదించాలన్నారు.

30,31 తేదీల్లో 108లో ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు

వనస్థలిపురం: ఈఎంఆర్‌ఐ– హెచ్‌ఈఆర్‌ఎస్‌ఏలో పైలట్లు, ఈఎంటీలుగా రంగారెడ్డి జిల్లాలో పని చేయడానికి అర్హుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఉమ్మడి జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ వసంత్, జిల్లా కోఆర్డినేటర్ రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు ఈ నెల 30, 31 తేదీల్లో హయత్‌నగర్ ఎంపీడీఓ ఆఫీసులోని 108 కార్యాలయంలో నేరుగా ఇంటర్వ్యూకు హాజరు కావాలని వారు సూచించారు. ఈఎంటీ పోస్టులకు జీఎన్‌ఎం, ఏఎన్‌ఎం, ఎంఎల్‌టీ అండ్ డీఎంఎల్‌టీ ఉత్తీర్ణత గలవారు అర్హులని, పైలట్ కోసం ఎస్‌ఎస్‌సీ ఉత్తీర్ణతతో పాటు బ్యాడ్జ్ లైసెన్సు ఉండాలన్నారు. అభ్యర్థులు తమ సర్టిఫికెట్ల జిరాక్స్ సెట్‌ను వెంట తీసుకుని రావాలని, ఇతర వివరాలకు ఫోన్: 9154248992 సంప్రదించాలన్నారు.

నేడు ఎల్‌సీహెచ్ కాలనీలో ఉచిత కంటి వైద్య శిబిరం

సైదాబాద్: డివిజన్‌లోని ఎల్‌సీహెచ్ కాలనీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కాలనీలోని కమ్యూనిటీ హాల్‌లో ఆదివారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎంవీ బ్రహ్మం, ప్రధాన కార్యదర్శి సూర్యం తెలిపారు. శ్రీనేత్రాలయ ఐ హాస్పిటల్ సౌజన్యంతో ఏర్పాటు చేస్తున్న ఈ వైద్య శిబిరం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు కొనసాగుతుందన్నారు. ప్రముఖ కంటి వైద్య నిపుణులు పాల్గొని వైద్య సేవలందిస్తారని వారు తెలిపారు.

ఉద్యోగుల సంక్షేమానికి టీఎన్జీవోస్ కృషి

అబిడ్స్: ఉద్యోగుల సంక్షేమానికి హైదరాబాద్ జిల్లా టీఎన్జీవోస్ యూనియన్ నిరంతరం కృషి చేస్తుందని జిల్లా టీఎన్జీవోస్ అధ్యక్షుడు డాక్టర్ ఎస్‌ఎం.ముజీబ్‌హుస్సేని పేర్కొన్నారు. టీఎన్జీవోస్ యూనియన్ గవర్నమెంట్ గార్డెన్స్ ఆర్టికల్చర్ యూనిట్‌కు జరిగిన ఎన్నికల్లో గెలుపొందిన నూతన కమిటీ డాక్టర్ ఎస్‌ఎం.ముజీబ్ హుస్సేనిని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ముజీబ్ హుస్సేని మాట్లాడుతూ.. రేయింబవళ్లు ఉద్యోగులకు అండగా ఉండి వారి సమస్యలను పరిష్కరించడంతో పాటు వారి కష్టసుఖాల్లో పాలుపంచుకుంటానన్నారు. గవర్నమెంట్ గార్డన్స్ ఆర్టికల్చర్ యూనిట్ అధ్యక్షుడిగా మహ్మద్ మొయినుద్దీన్, ఉపాధ్యక్షులు అహ్మద్ ఖాన్, డి.అనురాధ, కార్యదర్శిగా ఇ.జ్యోతి, జాయింట్ కార్యదర్శులుగా జి.సందీప్, మహ్మద్ సాదత్ వికార్, కోశాధికారిగా పర్శరాములును, ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా సయ్యద్ అబ్దుల్ ఖాదర్ ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారులుగా కేఆర్.రాజ్ కుమార్ వ్యవహరించారు.

బీజేపీ కేడర్‌లో అయోమయం!

- ఇంకా అభ్యర్థిని ప్రకటించని కమలం పార్టీ
- ఇప్పటికే ప్రకటించిన బీఆర్‌ఎస్, కాంగ్రెస్
- ప్రచారం మరూ చేసిన ఇరు పార్టీల అభ్యర్థులు



బీఆర్‌ఎస్ అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి
కాంగ్రెస్ అభ్యర్థి మధుయాష్కీ గౌడ్

ఎల్‌బీనగర్: కాంగ్రెస్ పార్టీ శుక్రవారం రాత్రి విడుదల చేసిన రెండో జాబితాలో ఎల్‌బీనగర్ నియోజకవర్గానికి మధుయాష్కీ గౌడ్ పేరును ప్రకటించగా, నెల రోజుల క్రితమే బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థిని ప్రకటించింది. బీజేపీ ఇంకా తమ అభ్యర్థిని ప్రకటించకపోవడంతో ఆ పార్టీ నాయకులు అయోమయం చెందుతున్నారు. కాంగ్రెస్‌పార్టీలో ఇప్పటి వరకు తనకే టికెట్ వస్తుందని ఆశపడి భంగపడిన వారు మధుయాష్కీకి సహకరిస్తారో లేదో అనేది ప్రశ్నార్థకంగా మారింది. ఎల్‌బీనగర్‌లో కాంగ్రెస్‌కు బలం ఉన్నప్పటికీ కార్యకర్తల్లో జోష్ నింపే నాయకులు లేకపోవడంతో కేడర్ అంతా స్తబ్దతగా ఉంది. ఇప్పటి వరకు నియోజకవర్గంలో బీఆర్‌ఎస్, బీజేపీ నాయకులు ఆయా డివిజన్లలోని కాలనీల్లో సమావేశాలు, కార్యకర్తలతో బూత్ కమిటీసభ్యులతో పలు దఫాలు కలిసి వారితో ఎన్నికల్లో తీసుకోవాల్సిన, అనుసరించాల్సిన వ్యూహాలను రచించారు. ఇక కాంగ్రెస్ నుంచి నాయకులు పాదయాత్రలు, అడపా దడపా ర్యాలీలు, రాస్తారోకోలు, పాదయాత్రలు చేసి కార్యకర్తలను పార్టీ వీడకుండా కొన్ని జాగ్రత్తలు మాత్రం తీసుకున్నారు. అంతే కానీ పార్టీని పూర్వ వైభవంలోకి తీసుకెళ్లలేకపోయారనేది సత్యం.

కాంగ్రెస్ ఆశావహుల దారెటు...

కాంగ్రెస్ నుంచి టికెట్ల కోసం పోటీ పడ్డ నాయకులు ఇప్పుడు మధుయాష్కీ గౌడ్‌కు టికెట్ దక్కడంతో ఏం చేస్తారనే ఉత్కంఠ పార్టీ వర్గాల్లో నెలకొంది. ఇప్పటి వరకు ఎల్బీ నగర్ టికెట్ తమదే అన్న జక్కిడి ప్రభాకర్‌రెడ్డి, మల్‌రెడ్డి రాంరెడ్డి, దర్పల్లి రాజశేఖర్‌రెడ్డితోపాటు ఇటీవలే బీఆర్‌ఎస్‌కు రాజీనామా చేసి కాంగ్రెస్‌లో చేరిన ముద్దగౌని రాంమోహన్‌గౌడ్ దంపతులు ఏం చేస్తారనేది చర్చనీయాంశంగా మారింది. టికెట్ కోసం మరీ పార్టీ మారిన రాంమోహన్‌గౌడ్ కాంగ్రెస్‌లో కొనసాగుతారా? లేదా? అని అందరూ చర్చించుకుంటున్నారు. ఇక మల్‌రెడ్డి రాంరెడ్డి కూడా ఇక్కడ టికెట్ దక్కకపోవడంతో ఇబ్రహీంపట్నం నుంచి టికెట్ దక్కించుకున్న మాజీ ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి తరఫున ప్రచారం చేసేందుకు ఇబ్రహీపట్నానికి వెళ్తారా అనేది కూడా చర్చనీయాంశంగానే ఉంది. పార్టీ ప్రకటించిన అభ్యర్థికి ప్రచారం చేస్తారో లేదో అనేది కాంగ్రెస్ లో ప్రశ్నార్థంగానే మారింది.

జంగ్ తెలంగాణ 2023

బీఆర్‌ఎస్ పాలన అంతమయ్యే సమయం వచ్చింది

- కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మధుయాష్కీ గౌడ్
- సాయి ఆలయంలో పూజలు చేసి ప్రచారానికి శ్రీకారం


ఎల్‌బీనగర్‌లో శ్రీకాంత్‌చారి విగ్రహానికి నివాళులర్పిస్తున్న మధుయాష్కీ

చైతన్యపురి: రాష్ట్రంలో తొమ్మిదేళ్ల బీఆర్‌ఎస్ దుర్మార్గ పాలన అంతమయ్యే సమయం వచ్చిందని మాజీ ఎంపీ, ఎల్‌బీనగర్ నియోజవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి మధుయాష్కీ గౌడ్ అన్నారు. దిల్‌సుఖ్‌నగర్‌లోని సాయిబాబా ఆలయం, కనకదుర్గ ఆలయంలో ఆయన శనివారం ప్రత్యేక పూజలు చేసి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రతీ నియోజకవర్గంలో క్షుణ్ణంగా పరిశీలించి గెలుపోటములు, కుల సమీకరణలను దృష్టిలో పెట్టుకుని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఎంపిక చేసిందన్నారు. తనకు ఎల్‌బీనగర్ నుంచి పోటీ చేసే అవకాశం ఇచ్చిన పార్టీ అధిష్టానికి కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. నియోజకవర్గంలో ప్రతీ కార్యకర్తను కాపాడుకునే బాధ్యత తనపై ఉందన్నారు. ఎల్‌బీనగర్‌లోని నాయకులు, కార్యకర్తలు ఎంతో కష్టపడి ఎమ్మెల్యేగా గెలిపిస్తే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి పార్టీకి వెన్నుపోటు పొడిచి ఎనలేని ద్రోహం చేశారని మధుయాష్కీ విమర్శించారు. తెలంగాణ ఉద్యమంలో ఎల్‌బీనగర్ సువర్ణాక్షరాలతో లిఖించే చారిత్రాత్మక ప్రాంత అని, ప్రత్యేక కాష్ఠం కోసం శ్రీకాంతాచారి ఆత్మాహుతితో తెలంగాణ ఉద్యమం ఎగిసిపడి దావానంలా ఇంటింటా వ్యాపించి తెలంగాణ ఏర్పాటుకు నాంది పలికిందన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కోసమంటూ పార్టీ మారిన ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి భూ ఆక్రమణలు, చెరువుల కబ్జాలు, దౌర్జన్యాలకు తెరలేపారని విమర్శించారు. పార్టీ మారి వెళ్లిపోయిన సుధీర్‌రెడ్డికి వచ్చే ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలన్నారు. రేపు జరగబోయే ధర్మయుద్ధానికి అందరూ ఏకం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో లింగోజిగూడ కార్పొరేటర్ దర్పెల్లి రాజశేఖర్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ వజీర్‌ప్రకాష్‌గౌడ్, నాయకులు ముద్దగౌని రామ్మోహన్‌గౌడ్, శశిధర్‌రెడ్డి, బద్దుల వెంకటేష్‌యాదవ్, ఆయా డివిజన్ల పార్టీ అధ్యక్షుడు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మహనీయుల విగ్రహాలకు నివాళి

మన్సూరాబాద్: కాంగ్రెస్ పార్టీ ఎల్‌బీనగర్ అభ్యర్థి మధుయాష్కీగౌడ్ శనివారం ఎల్‌బీనగర్‌లోని రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్.అంబేడ్కర్, బాబూ జగ్జీవన్‌రామ్, మహాత్మా జ్యోతి రావు పూలే, తెలంగాణ మలిదశ తొలి అమరుడు కాసోజు శ్రీకాంత్‌చారి, తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహాలకు నివాళులర్పించి ప్రచారం ప్రారంభించారు.

వనస్థలిపురంలో..

వనస్థలిపురం: ఎల్‌బీనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మధుయాష్కీ గౌడ్ శనివారం వనస్థలిపురంలో పర్యటించారు. పనామా చౌరస్తాలో ఎన్టీఆర్ విగ్రహానికి, రెడ్ వాటర్ ట్యాంక్ వద్ద రాజీవ్‌గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

బీజేపీని మరింత పటిష్టం చేయాలి


మాట్లాడుతున్న మునిరత్న నాయుడు, వేదికపై సామ రంగారెడ్డి, పవన్‌కుమార్

నాగోలు: ఎల్‌బీనగర్ నియోజకవర్గంలో బీజేపీ అభ్యర్థిని గెలిపించాలని బీజేపీ ఎల్‌బీనగర్ నియోజకవర్గ ఎన్నికల ఇంచార్జి, కర్ణాటక ఎమ్మెల్యే మునిరత్న నాయుడు పిలుపునిచ్చారు. శనివారం కొత్తపేట డివిజన్ మోహన్‌నగర్‌లో బీజేపీ బూత్ స్థాయి కార్యకర్తల సమావేశం నిర్వహించారు. సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే మునిరత్న నాయుడు మాట్లాడుతూ, బూత్ స్థాయి నుంచి పార్టీని మరింత పటష్టం చేయాలని కోరారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేయాలని సూచించారు. కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షుడు సామ రంగారెడ్డి, కొత్తపేట కార్పొరేటర్ నాయికోటి పవన్ కుమార్ మాట్లాడుతూ, ఎల్‌బీనగర్ నియోజకవర్గంలో భారతీయ జనతాపార్టీ గెలుపు కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు శ్రమించాలని కోరారు. కొత్తపేట డివిజన్ భారతీయ జనతా పార్టీకి అత్యంత మెజారిటీ అందించాలని పిలుపునిచ్చారు. అందరూ కలిసి కట్టుగా పనిచేసి ఎల్‌బీనగర్‌లో బీజేపీ అభ్యర్థిని గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో శక్తి కేంద్ర ఇంచార్జిలు, బూత్ అధ్యక్షులు, నాయకులు, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గద్దర్ ప్రపంచస్థాయి ఉద్యమకారుడు

సుల్తాన్‌బజార్: ప్రజా గాయకుడు గద్దర్ ప్రపంచ స్థాయి ఉద్యమ కళాకారుడని ఆయన ఆప్త మిత్రుడు సియాసత్ పూర్వ సంపాదకులు జహిరుద్దీన్ ఖాన్ అంతే దాతృత్వం గల గొప్ప వ్యక్తి అని వక్తలు పేర్కొన్నారు. శనివారం సాయంత్రం హనుమాన్ టేక్డీలోని వీసీ సాధికారత భవన్‌లో వారిద్దరి సంస్మరణ సభ జరిగింది. ఈ సభలో వక్తలు వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సభకు సంస్థ చైర్మన్, మాజీ ఎంపీ టి.దేవేందర్‌గౌడ్ అధ్యక్షత వహించగా కవి, సీనియర్ జర్నలిస్టు ఇంద్రవెల్లి రమేష్ సమన్వయ కర్తగా వ్యవహరించారు. అనంతరం దేవేందర్ గౌడ్ మాట్లాడుతూ..తెలంగాణ ఉద్యమంలో ప్రజలు ఎంత గొప్పగా పోరాడారో, గద్దర్ కూడా తన పాటతో ఉద్యమాన్ని రగిలించారన్నారు. జహిరుద్దీన్ సైతం తనవంతు ఉద్యమానికి సహకరించారని తెలిపారు.

ప్రొసీడింగ్ ఆఫీసర్స్‌కు ముగిసిన శిక్షణ

మలక్‌పేట: త్వరలో జరుగబోయే ఎన్నికల నిర్వాహణ కోసం మలక్‌పేట నియోజకవర్గం ముంతాజ్ కాలేజీలో చేపట్టిన ఎన్నికల ప్రొసీడింగ్ ఆఫీసర్స్, అసిస్టెంట్ ప్రొసీడింగ్ అధికారులకు రెండు రోజుల పాటు జరిగిన శిక్షణ తరగతులు శనివారం ముగిశాయి. ఈ సందర్భంగా ఈవీఎంల పనితీరు, సాంకేతిక సమస్యలు తలెత్తిన్నప్పుడు తీసుకోవాల్సిన చర్యలపై వారికి అవగాహన కల్పించారు. ఆర్‌ఓ ఉపేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. ఓటరు కార్డు లేని పక్షంలో ఎన్నికల సంఘం ఆమోదించిన 12 గుర్తింపు కార్డులలో ఏదో ఒకటి ఉంటే ఓటింగ్‌కు అనుమతించాలన్నారు. శిక్షణకు మొదటి విడత 200 మందికి, మధ్యాహ్నం రెండో విడత 200 మంది అధికారులు హాజరయ్యారు. కార్యక్రమంలో ఏఆర్‌ఓలు జయంత్, యుగేందర్‌రెడ్డి, హర్షద్ తదితరులు పాల్గొన్నారు.


ఈవీఎంలపై అవగాహన కల్పిస్తున్న ట్రైనర్

1న శ్రీపురం కమ్యూనిటీహాల్లో..

మూసారంబాగ్ డివిజన్ పరిధిలోని శ్రీపురం కాలనీ కమ్యూనిటీహాల్లో నవంబర్ 1వ తేదీన ఓపీఓ (అదర్ పోలింగ్ ఆఫీసర్స్) లకు శిక్షణ ఉంటుందని మలక్‌పేట ఆర్‌ఓ ఉపేందర్‌రెడ్డి తెలిపారు. ఉదయం 10 నుంచి సాయంత్రం గంటలకు వరకు కొనసాగుతుందన్నారు.

ఉద్యమకారులకు ప్రభుత్వం పెద్దపీట

ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి


తెలంగాణ ఉద్యమకారుల ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

మన్సూరాబాద్: తెలంగాణ మలిదశ ఉద్యమకారులను అన్ని విధాల బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఆదుకుంటుందని ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. తెలంగాణ ఉద్యమకారుల ఆత్మీయ సమ్మేళనం మన్సూరాబాద్‌లోని ఎస్కే గార్డెన్స్‌లో శనివారం నిర్వహించారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ప్రభుత్వం ఉద్యమకారులను గుర్తించి పెద్దపీట వేసిందన్నారు. ప్రతి ఉద్యమకారునికి బీఆర్‌ఎస్ పార్టీలో ప్రత్యేక స్థానం ఉంటుందని, ఉద్యమకారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు.

తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సమితి రాష్ట్ర అధ్యక్షుడు రూబీ స్టీవెన్, ప్రధాన కార్యదర్శి తెలంగాణ వెంకన్న, ఉద్యమ నేతలు కాచం సత్యనారాయణ గుప్తా, కుంట్లూర్ వెంకటేష్‌గౌడ్, తెలంగాణ వికాస సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎర్రోజు శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు విజయానంద్ తదితరులు పాల్గొన్నారు.

ఆరు గ్యారంటీలకు ఆకర్షితులై కాంగ్రెస్‌లో చేరికలు

మలక్‌పేట: కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలకు, విధానాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారని మలక్‌పేట కాంగ్రెస్ అభ్యర్థి షేక్ అక్బర్ అన్నారు. పలువురు నాయకులు మలక్‌పేటలో శనివారం అక్బర్ సమక్షంలో పార్టీలో చేరగా.. వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అన్ని వర్గాల ప్రజలు స్వచ్ఛందంగా ముందుకొచ్చి కాంగ్రెస్‌కు మద్దతు పలుకుతున్నారన్నారు. ప్రజలందరూ ప్రత్యామ్నాయాన్ని కోరుకుంటున్నారని, ప్రజలు కాంగ్రెస్ పార్టీని గెలిపించడానికి సిద్ధంగా ఉన్నారన్నారు.


పార్టీలో చేరిన నాయకులతో కాంగ్రెస్ అభ్యర్థి షేక్ అక్బర్

ఉద్యమకారులను రాజకీయ నేతలకు తాకట్టు పెడితే ఖబడ్దార్

తెలంగాణ మలిదశ ఉద్యమకారులు

మన్సూరాబాద్: కొందరు ఉద్యమకారులు ఉద్యమకారులందరినీ రాజకీయ పార్టీల నేతలకు తాకట్టు పెట్టే విధంగా వ్యవహరిస్తున్నారని, అలాంటి వారు ఖబడ్దార్ అంటూ తెలంగాణ మలిదశ ఉద్యమకారులు హెచ్చరించారు. తెలంగాణ మలిదశ ఉద్యకారుల ఆత్మీయ సమ్మేళనం మన్సూరాబాద్ ఎస్కే గార్డెన్స్‌లో శనివారం నిర్వహించారు. రాజకీయ పార్టీలకు అతీతంగా సమ్మేళనం జరుగుతుందని చెప్పి పిలిచారని, తీరా సమావేశం ఒక రాజకీయ పార్టీకి ఎజెండాలా మారిందనిద తెలంగాణ మలిదశ ఉద్యమకారులు నిరసన వ్యక్తం చేస్తూ సమావేశం నుంచి బయటకు వెళ్లిపోయారు. అనంతరం ఎల్‌బీనగర్‌లోని శ్రీకాంతా చారి విగ్రహం వద్ద నిరసన తెలిపారు. రాజకీయ పార్టీలకు అతీతమైన సమావేశం అని పిలిచి బీఆర్‌ఎస్ అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్‌రెడ్డిని ఆహ్వానించడంలోని మతలబు ఏంటని ప్రశ్నించారు. తెలంగాణ మలిదశ ఉద్యమంలో ఉద్యమకారులపై పోలీసులతో లాఠీలు ఝళిపింపజేసిన ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి నేడు ఉద్యమకారులపై ప్రేమ ఒలకపోస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎల్‌బీనగర్ జేఏసీ మాజీ కన్వీనర్ ఎలే పురేందర్, ఉద్యమకారులు జెనిగే విష్ణువర్ధన్, గోరే శ్యాంసుందర్‌గౌడ్, జిట్టాయిల్‌రెడ్డి, కృపాచారి, సుబ్బారావు, నరేందర్‌గౌడ్, మోహన్, రామ్‌సాగర్, లక్ష్మణ్, కేవీ గౌడ్ పాల్గొన్నారు.

వాహన తనిఖీల్లో రూ.2.49 లక్షలు స్వాధీనం

నాగోలు: ఎలాంటి పత్రాలు లేకుండా తీసుకెళ్తున్న రూ.2,49,500 లక్షల నగదును పోలీసులు స్వా. దీనం చేసుకున్న ఘటన ఎల్‌బీనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం జరిగింది. పోలీసుల కథనం ప్రకారం. శనివారం సాయంత్రం చింతలకుంట చౌరస్తాలో ఎల్‌బీనగర్ పోలీసులు వాహన తనిఖీలు చేస్తుండగా డీపీవీఎల్‌ఎస్ నారాయణ అనే వ్యక్తి ద్విచక్ర వాహనంపై రూ. 2,49, 500 లక్షల నగదు తీసుకెళ్తున్నాడు. డబ్బుకు సంబంధించి అతడి వద్ద ఎలాంటి పత్రాలు లేకపోవడంతో నగదును స్వాధీనం చేసుకుని ఎల్‌బీనగర్ అసెంబ్లీ ఎన్నికల అధికారి ముందు హాజరుపరిచారు.

వర్కర్స్ పార్టీ ఆఫ్ ఇండియా అభ్యర్థిని గెలిపించండి


కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న సూర్యప్రకాష్, పాండురంగా చారి

నాగోలు: అంబేడ్కర్ సిద్ధాంతాల ద్వారానే భారత దేశంలో విప్లవం వస్తుందని, కులం, వర్గం నిర్మూలించి బహుజనులకు రాజ్యాధికారం అందించడానికి ఏర్పడిన ఏకైక ఫ్రంట్ బహుజన ఫ్రంట్ అని బీఎల్‌ఎఫ్ రాష్ట్ర చైర్మన్ నల్లా సూర్య ప్రకాష్ అన్నారు. శనివారం కొత్తపేటలో వర్కర్స్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షుడు, ఎల్‌బీనగర్ నియోజకవర్గం అభ్యర్థి రాయబండి పాండురంగా చారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పార్టీ కార్యాలయాన్ని సూర్యప్రకాష్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో ఉన్న బీఆర్‌ఎస్, బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు అగ్రకుల పార్టీలని అన్నారు. పేద బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి పనిచేసే వ్యక్తి పాంగురంగాచారిని ఎల్బీనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు మారోజు సునీల్ కుమార్, కొప్పు యాదయ్య, బాణాల ద్రోణాచారి, అబ్బయ్య గౌడ్, మోత్కూర్ మల్లాచారి, మల్లోజుల శేఖర్, అన్నదానం భాస్కర్, శ్రీనివాస్, మురళి, ఆర్ శోభారాణి, జ్యోతి, భవాని పాల్గొన్నారు.

వాల్మీకి జీవితం ఆదర్శం

మహాదీషరీఫ్: వాల్మీకి మహర్షి జీవితం మానవాళికి ఆదర్శమని మామిడిపల్లి 11వ డివిజన్ కార్పొరేటర్ సుక్క శివకుమార్ అన్నారు. వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా గ్రామ వాల్మీకి సంఘం ఆధ్వర్యంలో శనివారం ఆయన చిత్ర పటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ వేటగాడిగా జీవితాన్ని కొనసాగిస్తూ.. మహర్షిగా మారి రామాయణాన్ని రచించారని గుర్తు చేశారు. మనిషిలో మార్పు వస్తే మహర్షి కాగలరని నిరూపించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి సంఘం నాయకులు చంద్రశేఖర్, వెంకటేశ్, యాదగిరి, బాబు, శివ శంకర్, రంగనాథ్, సాయి తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధికి ఆకర్షితులై చేరికలు

మహేశ్వరం: అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులపై కాంగ్రెస్, బీజేపీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు బీఆర్‌ఎస్‌లో స్వచ్ఛందంగా చేరుతున్నారని మంత్రి సబితారెడ్డి పేర్కొన్నారు. శనివారం మండలంలోని నాగుల్‌దోని తండా మహేశ్వరం, గంగారం, రామచంద్రగూడ గ్రామాల కాంగ్రెస్, బీజేపీలకు చెందిన పలువురు నాయకులు మంత్రి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పేదల సంక్షేమం కోసం బీఆర్‌ఎస్ నిరంతరం కృషి చేస్తుందన్నారు. తాను నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలే తనను మళ్లీ భారీ మెజార్టీతో గెలిపిస్తాయన్నారు. సీఎం కేసీఆర్ నాయకత్వమే రాష్ట్రానికి శ్రీరామ రక్ష అన్నారు. కాంగ్రెస్, బీజేపీలకు ఓటు వేస్తే అభివృద్ధి వెనక్కి పోతుందని, మళ్లీ చీకటి రోజులు వస్తాయన్నారు. కార్యక్రమంలో జెడ్పీ చైర్‌పర్సన్ తీగల అనితారెడ్డి, జిల్లా రైతు కమిటీ సభ్యులు యాదయ్య, ఇన్‌చార్జి ఎంపీపీ సునీతానాయక్, బీఆర్‌ఎస్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.


మంత్రి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరుతున్న నాయకులు

వ్యక్తి ఆత్మహత్య

జియాగూడ: మద్యానికి బానిసైన భర్తను పనికి వెళ్లమని చెప్పడంతో ఇంట్లోనే ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న ఘటన కుల్సుంపురా పోలీస్‌స్టేషన్ పరిధిలో శుక్రవారం రాత్రి జరిగింది. ఇన్‌స్పెక్టర్ అశోక్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. సబ్జిమండి ప్రాంతంలో ఉంటున్న బి.లక్ష్మణ్(38) ఇతనికి భార్య శశిరేఖ, 10 ఏళ్ల బాబు ఉన్నాడు. లక్ష్మణ్ మద్యానికి బానిస అవ్వడంతో శశిరేఖ ఓ స్కూల్‌లో ఆయాగా పనిచేస్తుంది. శుక్రవారం స్కూల్‌కు వెళ్తూ పనికి వెళ్లాల్సిందిగా లక్ష్మణ్‌కు చెప్పి వెళ్లింది. లక్ష్మణ్ ఇంట్లో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు.

బీజేపీతోనే అన్ని వర్గాలకు సమన్యాయం


కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్లు భాగ్యలక్ష్మి, అరుణ తదితరులు

మలక్‌పేట: తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వస్తే బీసీని ముఖ్యమంత్రిని చేస్తామని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా ప్రకటించడంపై ఆ పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేశాయి. ఈ సందర్భంగా భాగ్యనగర్ జిల్లా అధ్యక్షుడు సంరెడ్డి సురేందర్‌రెడ్డి, కార్పొరేటర్లు బొక్క భాగ్యలక్ష్మీ మధుసూదన్‌రెడ్డి, కొత్తకాపు అరుణారవీందర్‌రెడ్డి శనివారం మూసారంబాగ్ చౌరస్తాలో అంబేడ్కర్ విగ్రహం వద్ద ప్రధాన మంత్రి నరేంద్రమోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ, సీట్ల కేటాయింపులో బీజేపీ బీసీలకు తగిన ప్రాధాన్యం ఇస్తోందన్నారు. బీజేపీతోనే అన్ని వర్గాలకు సమన్యాయం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో నాయకులు లింగాల హరిగౌడ్, శ్రీకాంత్‌రెడ్డి, సురేందర్, కొప్పుల దినేష్, వినోద్, గణేష్, చందు, రాజు ముదిరాజ్, సందీప్, తదితరులు ఉన్నారు.

30న అక్కినేని ఎక్సలెన్సీ అవార్డుల ప్రదానం

గన్‌ఫౌండ్రీ: తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో శృతిలయ ఆర్ట్స్ అకాడమీ, సీల్‌వెల్ కార్పొరేషన్ల ఆధ్వర్యంలో ఈనెల 30న రవీంద్రభారతిలో పలువురు టీవీ నటీనటులకు అక్కినేని ఎక్సలెన్సీ అవార్డులను ప్రదానం చేయనున్నట్లు ప్రముఖ గాయని ఆమని శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ ఎస్.మధుసుదనచారి, పోలీస్‌హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ దామోదర్‌గుప్తా, సీల్‌వెల్ కార్పొరేషన్ సీఎండీ బండారు సుబ్బారావుతో పాటు పలువురు ప్రముఖులు హాజరుకానున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా అక్కినేని సంగీత విభావరి నిర్వహిస్తున్నట్లు తెలిపారు.